### జైలు సూపరింటెండెంట్‌గా దశరథం

బాధ్యతలు స్వీకరిస్తున్న జైలు సూపరింటెండెంట్ దశరథం

వినాయక్‌నగర్, మే 15: నిజామాబాద్ సెంట్రల్ జైల్ సూపరింటెండెంట్‌గా సి.దశరథం గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు మెదక్ జిల్లా సబ్ జైలులో డిప్యూటీ సూపరింటెండెంట్‌గా విధులు నిర్వర్తించిన ఆయనకు ఉద్యోగోన్నతి కల్పిస్తూ జిల్లా జైలు సూపరింటెండెంట్‌గా నియమిస్తూ జైళ్లశాఖ డైరెక్టర్ జనరల్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇన్‌చార్జి సూపరింటెండెంట్‌గా ఉన్న ఆనంద్ ద్వారా బాధ్యతలు స్వీకరించారు. 1992వ బ్యాచ్ డిప్యూటీ జైలర్‌గా విధుల్లో చేరిన దశరథం 2008లో జైలర్‌గా, 2014లో డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ జైలర్‌గా ఉద్యోగోన్నతి పొందారు. ఇప్పటివరకు సంగారెడ్డి సబ్‌జైలు, సిద్ధిపేట్ జైలులో విధులు నిర్వర్తించారు.

### బాధ్యతల స్వీకరణ

బాధ్యతలు స్వీకరిస్తున్న స్టేషన్ ఫైర్ ఆఫీసర్ శంకర్

వినాయక్‌నగర్, మే15: నిజామాబాద్ అగ్నిమాపక శాఖకు స్టేషన్ ఫైర్ ఆఫీసర్(ఎస్ఎఫ్‌వో)ను నియమిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. నిర్మల్ జిల్లా ఫైర్ స్టేషన్ అధికారిగా ఉన్న శంకర్‌ను నిజామాబాద్ ఫైర్ ఆఫీసర్‌గా నియమించారు. నూతన ఎస్ఎఫ్‌వో శంకర్ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇన్‌చార్జి స్టేషన్ ఫైర్ ఆఫీసర్‌గా వ్యవహరించిన నర్సింగ్ రావుకు ప్రమోషన్ కల్పిస్తూ నందిపేట్ ఫైర్ స్టేషన్‌కు బదిలీ చేశారు. నిజామాబాద్ ఎస్ఎఫ్‌వో గా బాధ్యతలు స్వీకరించిన ఆయన అనంతరం డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ పరమేశ్వర్ ను మర్యాద పూర్వకంగా కలిశారు.

# విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దాలి

ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు

### కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు

కంఠేశ్వర్, మే 15: శిక్షణలో నేర్చుకున్న అంశాలను తరగతి గదుల్లో అమలు చేయాలని, విద్యార్థులకు నాణ్యతతో కూడిన విద్యను బోధించాలని, వారిని ఉన్నతంగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు సూచించారు. రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు ఉపాధ్యాయులకు జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను కలెక్టర్ గురువారం సందర్శించారు. సమగ్ర శిక్ష సహిత విద్యావిభాగం ఆధ్వర్యంలో కరిక్యులర్ అండ్ థెరపిక్ స్ట్రాటజీస్ ఫర్ సీడబ్ల్యూఎస్ఎన్ అంశంపై ఐదు రోజుల శిక్షణ తరగతులు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా శిక్షణ తరగతులను కలెక్టర్ తనిఖీ చేశారు. గణితం, ఆంగ్లం బోధించే ఉపాధ్యాయులకు శిక్షణ అందిస్తున్న అంశాలపై స్టేట్ రిసోర్స్ పర్సన్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో ఆకట్టుకునేలా పాఠాలను ఎలా బోధించాలి, అభ్యాసన సామర్థ్యాలను ఎలా పెంపొందించాలనే దానిపై అందిస్తున్న శిక్షణను కలెక్టర్ ఆయా తరగతి గదులను సందర్శించి పరిశీలించారు. వెనుకబడిన విద్యార్థులపై తీసుకోవాల్సిన ప్రత్యేక జాగ్రత్తలపై స్టేట్ రిసోర్స్‌పర్సన్లు ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయులకు కల్పించిన సదుపాయాలను పరిశీలించారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాధికారి అశోక్, అధికారులు ఉన్నారు.

# జీబ్రా క్రాసింగ్ ఏర్పాటు చేయాలి

వినాయక్‌నగర్, మే15: నిజామాబాద్ నగరంలోని బోధన్ బస్టాండ్, అర్సపల్లి చౌరస్తా, సారంగపూర్ డైయిరీ ఫారం వద్ద జీబ్రా క్రాసింగ్ ఏర్పాటు చేయాలని కోరుతూ ఎంఐఎమ్ నాయకులు గురువారం ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీకి వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ ఆయా ప్రాంతాల్లో వాహనాల రద్దీ ఎక్కువగా ఉన్నందున పాదచారులు రోడ్డు దాటేందుకు కష్టంగా ఉందని పేర్కొన్నారు. తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయని వారు వివరించారు. ఈ ప్రాంతాల్లో ట్రాఫిక్ సిగ్నల్స్‌తోపాటు, పాదచారులు రోడ్డు దాటేందుకు జీబ్రా క్రాసింగ్ లైన్స్ ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో కోరారు.

# సైబర్ నేరాలపై అవగాహన

సిరికొండ, మే 15: సమాజంలో పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్సై రాము సూచించారు. గురువారం చీమన్‌పల్లి గ్రామంలో సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన సదస్సు నిర్వహించారు. సైబర్ మోసానికి గురైతే 1930కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. యువకులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఏదైనా సమస్య ఎదురైనప్పుడు 100 నంబర్‌కు డయల్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేయాలని తెలిపారు.

అవగాహన కల్పిస్తున్న ఎస్సై రామ్

### డ్రంకన్ డ్రైవ్‌లో 32 మందిపై కేసు నమోదు

- ఐదుగురికి జైలు శిక్ష
- 27 మందికి రూ.38,500 జరిమానా

వినాయక నగర్, మే15: నగరంలో బుధవారం మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 32 మందిపై కేసులు నమోదు చేసినట్లు ట్రాఫిక్ సీఐ ప్రసాద్ తెలిపారు. పట్టుబడిన వాహనదారులకు గురువారం కౌన్సెలింగ్ నిర్వహించి అనంతరం వారిని మార్నింగ్ కోర్టులో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్జహాన్ ఎదుట హాజరుపర్చగా ముగ్గురికి రెండు రోజులు, మరో ఇద్దరికి ఒక రోజు చొప్పున –ఐదుగురికి జడ్జి జైలు శిక్ష విధించారు. మిగతా 27 మంది వాహనదారులకు రూ.38,500 జరిమానా విధించారని సీఐ వెల్లడించారు.

### బార్ల ఏర్పాటుకు దరఖాస్తుల ఆహ్వానం

వినాయక్‌నగర్, మే15: నిజామాబాద్ జిల్లాలో బార్ల ఏర్పాటుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ కె.మల్లారెడ్డి గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు. నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గతంలో నోటిఫై చేసిన 2–బి(1), బోధన్ మున్సిపాలిటీ పరిధిలో 2–బి(1) బార్లకు కొత్తగా దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 15వ తేదీ నుంచి జూన్ 6వ తేదీ సాయంత్రం 5 గంటల లోగా జిల్లా ఎక్సైజ్ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. జూన్ 13వ తేదీ ఉదయం 11 గంటలకు కలెక్టరేట్‌లో కలెక్టర్ ఆధ్వర్యంలో డ్రా పద్ధతిన ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.

### నేడు రైతులకు అవగాహన సదస్సు

కోటగిరి, మే 15: మండలంలోని యాద్గార్‌పూర్ గ్రామంలో శుక్రవారం ఉదయం 8 గంటలకు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమంలో భాగంగా రైతుకు పంటల సాగుపై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు మండల వ్యవసాయాధికారి రాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి రుద్రూర్ చెరుకు–వరి పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు రాకేశ్, సమ్రీన్, పద్మావతి హాజరై రైతులకు పలు అంశాలపై అవగాహన కల్పిస్తారని పేర్కొన్నారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

సిరికొండ, మే 15: మండలంలోని కొండాపూర్ శివారులోని వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకుని రెవెన్యూ అధికారులకు అప్పగించినట్లు ఎస్సై రాము తెలిపారు. పట్టుకున్న ట్రాక్టర్లను ఆర్ఐ గంగారాజంకు పరిశీలించారు. డ్రైవర్లపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

### మైనారిటీ గురుకులంలో ప్రవేశాలు

రెంజల్, మే 15: మండల కేంద్రంలోని మైనారిటీ గురుకుల పాఠశాల, కళాశాలలో ప్రవేశానికి విద్యార్థినులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ అర్షియానాజమ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలలో 5వ తరగతి, కళాశాలలో ఎంపీసీ, బైపీసీ మొదటి సంవత్సరంలో ప్రవేశం కోసం మైనారిటీ విద్యార్థినులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఐదో తరగతిలో ప్రవేశానికి జూన్1, కళాశాలలో ప్రవేశానికి ఈనెల 31తేదీలో గడువు ఉందని తెలిపారు.

### వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం

శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంఈవో శ్రీనివాసరావు

కోటగిరి మే 15: మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వేసవి శిక్షణ శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి నాందేడ్ల శ్రీనివాసరావు అన్నారు. గురువారం కోటగిరి జడ్పీ ఉన్నత పాఠశాలలో వేసవి శిక్షణ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. విద్యార్థుల అభిరుచికి తగ్గట్టుగా డ్రాయింగ్, కరాటే, యోగా, డ్యాన్స్‌లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు ఈనెల 31 వరకు వేసవి శిక్షణ శిబిరం కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో యోగా శిక్షకురాలు సుజాత, డ్రాయింగ్ శిక్షకురాలు సువర్ణజ్యోతి, సిబ్బంది ఈర్వంత్ పాల్గొన్నారు.

### యువకులకు క్రికెట్ కిట్ అందజేత

యువకులకు క్రికెట్ కిట్ అందజేస్తున్న సామాజిక సేవకర్త ఏంఎ హకీం

పోతంగల్, మే 15: మండలంలోని జల్లాపల్లి అబాధిలో యువకులకు చైతన్యపరిచేందుకు గురువారం సామాజిక సేవా కర్త ఏంఎ హకీమ్ క్రికెట్ కిట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, క్రీడలతో పాటు చదువులో రాణించాలన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని పేర్కొన్నారు. అనంతరం జల్లాపల్లి ఫారంలో పేద కుటుంబానికి చెందిన రఘు–మీరాబాయి దంపతుల రెండో కుమార్తె వివాహానికి తన వంతుగా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆయన వెంట ఏజాజ్ ఖాన్, షేరు, రాములు, యువకులు తదితరులు ఉన్నారు.

### 17 మంది రక్తదానం



సన్మానిస్తున్న యువకులు

ఖలీల్‌వాడి, మే 15: రోటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్ ఆధ్వర్యంలో గురువారం రెడ్ క్రాస్ సొసైటీలో రక్తదాన శిబిరం నిర్వహించారు. క్లబ్ ప్రతినిధులు 17 మంది రక్తదానం చేశారు. క్లబ్ అధ్యక్షుడు పద్మ శ్రీనివాస్ మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానమని అన్నారు. ప్రతిఒక్కరూ రక్తదానం చేసేందుకు ముందుకు రావాలన్నారు. తమ క్లబ్ సభ్యులు కోటగిరి చంద్రశేఖర్ వంద సార్లు రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారని అభినందించారు. కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు ఆర్.గౌరీశంకర్, సూర్యప్రకాశ్, వీరబ్రహ్మం, రమేశ్, డాక్టర్ వినోద్ పవార్, చంద్రశేఖర్, శ్రీనివాస్, రాజశేఖర్, శేఖర్, రాంప్రసాద్ పాల్గొన్నారు.


**తెలంగాణ గ్రామీణ బ్యాంక్**
ఆర్మూర్ శాఖ, పీసమల్లన్న గుడి సమీపాన, ఆర్మూర్ టౌన్

**స్వాధీనతా ప్రకటన [రూల్ 8(i)] (స్థిరాస్తి కొరకు)**

దిగువ సంతకందారు **తెలంగాణ గ్రామీణ బ్యాంక్** (ఇన్‌స్టిట్యూషన్ పేరు) యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి **రుణగ్రహీత: శ్రీ దోమకొండ సంతోష్ కుమార్ తండ్రి ప్రభాకర్ శర్మ**, ఫ్లాట్ నెం.602, శ్రీ సాయి రెసిడెన్సీ, ST Anns హై స్కూల్ సమీపాన, పెర్కిట్ గ్రామం, ఆర్మూర్ మండలం, నిజామాబాద్ జిల్లా వారికి **06-12-2024** తేదీగల డిమాండ్ నోటీసు జారీ చేసి, సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో తెలిపిన మొత్తం **రూ.8,23,696/- (ఎనిమిది లక్షల ఇరవై మూడు వేల ఆరు వందల తొంబై ఆరు రూపాయలు మాత్రమే) + వడ్డీ, + చార్జీలు, + ఖర్చులు** తిరిగి చెల్లించాల్సిందిగా కోరారు.
రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడం చేత సదరు చట్టంలోని రూల్ 8తో చదవబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించి దిగువ సంతకందారు దిగువ వివరించబడిన ఆస్తిని **09 మే, 2025న** స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.
సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవి నిర్వహించరాదని మరియు సదరు ఆస్తితో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు **రూ. 8,76,186/-** మరియు **+ వడ్డీ, +చార్జీలు, + ఖర్చులు** కొరకు **తెలంగాణ గ్రామీణ బ్యాంక్** (ఇన్‌స్టిట్యూషన్ పేరు) చార్జ్‌కు లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలముగా హెచ్చరించడమైనది.
**సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులో గల సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్–సెక్షన్(8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలకు తెలియజేయడమైనది.**

**స్థిరాస్తి వివరణ**

ST Anns హై స్కూల్ సమీపాన, పెర్కిట్ గ్రామం, ఆర్మూర్ మండలం, నిజామాబాద్ జిల్లా మరియు సబ్‌రిజిస్ట్రేషన్ ఆర్మూర్ వద్ద గల, శ్రీ సాయి రెసిడెన్సీలో కామన్ ఏరియాలు మరియు కామన్ సౌకర్యాలు, కారిడార్, బాల్కనీ, కామన్ మెట్లు, పార్కింగ్ సెల్లార్ మొదలగు వాటిలో వాటాతో సహా, 1133.33 చ.గజాల మొత్తం ఏరియాలో 35.41 చ.గజాలు భూమి అవిభాజ్య వాటా మరియు 1145.00 చ.అ. ఆర్‌సిసి రూఫ్ ప్లింత్ ఏరియా, సర్వే నెం.463/2లో నిర్మించబడిన జి.పి.నెం.1–18/8 ఆరవ అంతస్తులో ఆర్‌సిసి రూఫ్ నివాస ఫ్లాట్ నెం.602, సరిహద్దులు: ఉత్తరం: రోడ్‌పై ఖాళీ, దక్షిణం: ఖాళీ, తూర్పు: ఖాళీ, పడమర: 8'–0'' వెడల్పు కారిడార్ మరియు తరువాత ఫ్లాట్ నెం.601.

**తేది: 09-05-2025** సం/– అధీకృత అధికారి
**ప్రదేశం: నిర్మల్** తెలంగాణ గ్రామీణ బ్యాంక్



**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** భారత ప్రభుత్వ రంగ సంస్థ
**వెంకటేశ్వర కాలనీ శాఖ (16082)**
**12-07, వెంకటేశ్వర కాలనీ, మామిడిపల్లి, ఆర్మూర్-503224**

**Ref No: RO/CRLD/12/2025-26** తేది: 13–05–2025

**స్వాధీనతా ప్రకటన**
**{రూల్ 8(1)} (స్థిరాస్తి కొరకు)**

దిగువ సంతకందారు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వెంకటేశ్వరకాలనీ శాఖ** (16082) యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడు చట్టం యొక్క సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి సదరు నోటీసుల స్వీకరణ తేదీ నుండి అరవై రోజుల్లోగా నోటీసులో తెలిపిన బకాయి మొత్తం 13–02–2025 నాటికి **రూ. 14,53,200.51/- (పద్నాలుగు లక్షల యాభై మూడు వేల రెండు వందల రూపాయల యాభై ఒక్క పైసలు మాత్రమే) + TLU15లో** తెలిపిన నెలవారి వాయిదాలు మరియు వడ్డీతో సహా తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీత/హామీదారు/తనఖాదారు: 1. **శ్రీమతి అమర్ల మీన భర్త శ్రీ నిఖిల్ కుమార్**, ఇం.నెం.5–81/1ఎ, పచాల్ నడ్కుడ గ్రామం, వేల్పూర్ మండలం, నిజామాబాద్–503307 వారిని కోరుతూ 28–02–2025 తేదీగల డిమాండ్ నోటీసు జారీచేశారు.
రుణగ్రహీత/హామీదారు/తనఖాదారు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సదరు రూల్‌లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాల్ని వినియోగించి దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **13-05-2025న** స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.
సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవి జరుపరాదని మరియు సదరు ఆస్తితో జరుపు ఏవేని లావాదేవీలు 13–02–2025 నాటికి **రూ. 14,53,200.51/- (పద్నాలుగు లక్షల యాభై మూడు వేల రెండు వందల రూపాయల యాభై ఒక్క పైసలు మాత్రమే)** మరియు దానిపై వడ్డీ మరియు నెలవారి వాయిదాలు కలిపి సదరు మొత్తం కొరకు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వెంకటేశ్వరకాలనీ శాఖ** (16082) చార్జ్‌కి లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీత/హామీదారు/తనఖాదారును మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులో గల సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్–సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలకు తెలియజేయడమైనది.

**స్థిరాస్తి వివరణ**

పచాల్ నడ్కుడ గ్రామం, వేల్పూర్ మండలం, నిజామాబాద్ జిల్లా, గ్రామ పంచాయతీ పచాల్‌నడ్కుడ, మండల పరిషత్ వేల్పూర్, రిజిస్ట్రేషన్ జిల్లా నిజామాబాద్ మరియు రిజిస్ట్రేషన్ సబ్‌జిల్లా భీమ్‌గల్ వద్ద గల మొత్తం సైట్ ఏరియా 193.34 చ.మీటర్లు లేదా 231.24 చ.గజాలు లేదా 2081.19 చ.అ. (ఆర్‌సిసి రూఫ్ బిల్టప్ ఏరియా 1172.37 చ.గజాలు) విస్తీర్ణం, జి.పి.ఇం.నెం.5–81/1ఎ కలిగిన ఆర్‌సిసి రూఫ్ ఇల్లు యావత్తు, **సరిహద్దులు:** తూర్పు: రోడ్, పడమర: కొత్త రాజన్న ప్లాట్, ఉత్తరం: సురేందర్ గౌడ్ ఇల్లు, దక్షిణం: పాలెం లింగన్న ఇల్లు మరియు ఖాళీ ప్రదేశం.
పై ఆస్తి **శ్రీమతి అమర్ల మీన భర్త శ్రీ నిఖిల్ కుమార్‌**కు చెందినది, ఇది ఫ్రీహోల్డ్ ప్రాపర్టీ.

**తేది: 16-05-2025** అధీకృత అధికారి,
**ప్రదేశం: నిజామాబాద్** యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.



**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** భారత ప్రభుత్వ రంగ సంస్థ
**హైదరాబాద్ రోడ్ శాఖ (05961)**
**5-6-507/11, హైదరాబాద్ రోడ్, ద్వారకానగర్, నిజామాబాద్-503001**

**స్వాధీనతా ప్రకటన**
**{రూల్ 8(1)} (స్థిరాస్తి కొరకు)**

దిగువ సంతకందారు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ రోడ్ శాఖ** (05961) యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడు చట్టం యొక్క సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి సదరు నోటీసుల స్వీకరణ తేదీ నుండి అరవై రోజుల్లోగా నోటీసులో తెలిపిన బకాయి మొత్తం 12–02–2025 నాటికి **రూ. 28,13,913.46/- (ఇరవై ఎనిమిది లక్షల పదమూడు వేల తొమ్మిది వందల పదమూడు రూపాయల నలభై ఆరు పైసలు మాత్రమే) + హౌసింగ్ మరియు మార్ట్‌గేజ్ లోన్ అకౌంట్‌లో** తెలిపిన నెలవారి వాయిదాలు మరియు వడ్డీతో సహా తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీత/హామీదారు/తనఖాదారు: 1. **శ్రీమతి మంథిని లలిత భర్త మంథిని రమేష్**, A) ఇం.నెం.1–4–13/3, జిరాయత్ నగర్, ఆర్మూర్, నిజామాబాద్–503224, B) ఇం.నెం.1–6–48/1/4/1/ఎ, జిరాయత్ నగర్, ఆర్మూర్, నిజామాబాద్–503224, 2. **A. శ్రీ ముంథెన రమేష్ తండ్రి భూమన్న ముంథెన**, ఇం.నెం.1–6–48/1/4/1/ఎ, జిరాయత్ నగర్, ఆర్మూర్, నిజామాబాద్–503224, **B. శ్రీ ముంథెన రమేష్ తండ్రి భూమన్న ముంథెన**, ఇం.నెం.1–4–13/3, జిరాయత్ నగర్, ఆర్మూర్, నిజామాబాద్–503224 వారిని కోరుతూ 20–02–2025 తేదీగల డిమాండ్ నోటీసు జారీచేశారు.
రుణగ్రహీత/హామీదారు/తనఖాదారు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సదరు రూల్‌లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాల్ని వినియోగించి దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **13-05-2025న** స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.
సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవి జరుపరాదని మరియు సదరు ఆస్తితో జరుపు ఏవేని లావాదేవీలు 12–02–2025 నాటికి **రూ. 28,13,913.46/- (ఇరవై ఎనిమిది లక్షల పదమూడు వేల తొమ్మిది వందల పదమూడు రూపాయల నలభై ఆరు పైసలు మాత్రమే)** మరియు దానిపై వడ్డీ మరియు నెలవారి వాయిదాలు కలిపి సదరు మొత్తం కొరకు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ రోడ్ శాఖ** (05961) చార్జ్‌కి లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీత/హామీదారు/తనఖాదారును మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులో గల సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్–సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలకు తెలియజేయడమైనది.

**స్థిరాస్తి వివరణ**

జిరాయత్ నగర్, ఆర్మూర్ ప్రాపర్ మరియు మండలం, మున్సిపాలిటి ఆర్మూర్, మండల పరిషత్ ఆర్మూర్, జిల్లా మరియు జిల్లా పరిషత్ నిజామాబాద్, రిజిస్ట్రేషన్ జిల్లా నిజామాబాద్ మరియు రిజిస్ట్రేషన్ సబ్‌జిల్లా ఆర్మూర్ వద్ద గల, 111.11 చ.గజాలు లేదా 92.89 చ.మీటర్లు లేదా 1000 చ.అ. విస్తీర్ణం, ఫైల్‌నెం.12445/83–డి8తో L.P.No.342/83లో సర్వే నెం.289/Aలో గల ఇం.నెం.1–6–48/1/4/1/ఎ లేఅవుట్ ప్లాట్ నెం.8 కలిగిన ఆర్‌సిసి ఫ్రేమ్డ్ ఒక అంతస్తు గల నివాస భవనం EMD. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.3పై పొరుగువారి ఇల్లు, దక్షిణం: 40'–0'' వెడల్పు రోడ్, తూర్పు: ప్లాట్ నెం.7పై పొరుగువారి ఇల్లు, పడమర: 40'–0'' వెడల్పు రోడ్.
పై ఆస్తి **శ్రీమతి మంథిని లలిత భర్త శ్రీ మంథిని రమేష్‌**కు చెందినది, ఇది ఫ్రీహోల్డ్ ప్రాపర్టీ.

**ప్రచురణ తేది: 16-05-2025,** అధీకృత అధికారి,
**ప్రదేశం: నిజామాబాద్** యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.


# రాయితీపై జీలుగ విత్తనాల పంపిణీ

నవీపేట సొసైటీలో రైతులకు జీలుగ విత్తనాలు అందజేస్తున్న చైర్మన్ అబ్బన్న

నవీపేట/కోటగిరి/మోర్తాడ్/వేల్పూర్, మే 15: నవీపేట మండలంలోని నాగేపూర్, బినోల, నవీపేట సొసైటీ పరిధిలోని గ్రామాలకు చెందిన రైతులకు రాయితీపై బుధవారం మండల వ్యవసాయ అధికారి నవీన్‌కుమార్‌తో కలిసి ఆయా సొసైటీల చైర్మన్లు జీలుగ విత్తనాలు అందజేశారు. నవీపేట సొసైటీ ఆవరణలో చైర్మన్ న్యాలకంటి అబ్బన్న, బినోలా సొసైటీలో చైర్మన్ మగ్గరి హన్మాండ్లు, నాగేపూర్ సొసైటీలో చైర్మన్ శైలేశ్‌కుమార్ జీలుగ విత్తనాలు అందజేశారు. కార్యక్రమంలో ఏవో నవీన్‌కుమార్, నవీపేట సొసైటీ వైస్ చైర్మన్ దొం త ప్రవీణ్‌కుమార్, డైరెక్టర్లు కాంతంరెడ్డి, గణేశ్, బాలగంగాధర్, సొద శ్రీనివాస్, రైతులు ప్రతాప్‌రెడ్డి, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు. కోటగిరి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో రైతులకు జీలుగ విత్తనాల పంపిణీ కేంద్రాన్ని ఏవో రాజు ప్రారంభించారు. రైతులకు విత్తనాలు పంపిణీ చేశారు. జీలుగ విత్తనాలు విత్తే విధానంపై అవగాహన కల్పించారు.

**నేడు జీలుగ విత్తనాల పంపిణీ..**

కమ్మర్‌పల్లి సొసైటీ పరిధిలోని ఉప్లూర్ గ్రామంలో శుక్రవారం సబ్సిడీపై జీలుగ విత్తనాలు పంపిణీ చేయనున్నట్లు వ్యవసాయాధికారిణి రమ్యశ్రీ గురువారం తెలిపారు.

**వేల్పూర్‌లో..**

వేల్పూర్ మండల కేంద్రంలోని సొసైటీలో శుక్రవారం నుంచి సబ్సిడీపై జీలుగ విత్తనాలు పంపిణీ చేస్తామని మండల వ్యవసాయాధికారి శ్రుతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

# ‘ఇందిరమ్మ’ రెండో దశకు మార్కవుట్

మెండోరాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని ప్రారంభిస్తున్న ఎంపీడీవో సంతోష్ కుమార్

భీమ్‌గల్, మే 15: మండలంలోని మెండోరాలో రెండో దశ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి గురువారం స్థానిక ఎంపీడీవో గంగుల సంతోష్‌కుమార్ మార్కవుట్ ఇచ్చి ప్రారంభించారు. గ్రామంలో 3 ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండో దశలో మండలానికి 472 ఇండ్లు మంజూరయ్యాయన్నారు. లబ్ధిదారులు వెంటనే ఇండ్ల నిర్మాణాన్ని ప్రారంభించాలని సూచించారు. కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు రమేశ్, శేఖర్, గ్రామ కార్యదర్శి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

**కమిటీలతో అవగాహన సదస్సు..**

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై ఇందిరమ్మ కమిటీలతో స్థానిక ఎంపీడీవో గంగుల సంతోష్‌కుమార్ అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరితగతిన పనులు చేపట్టేలా ప్రోత్సహించాలని సూచించారు.

**ఇందిరమ్మ ఇండ్ల పత్రాల పంపిణీ..**

మోర్తాడ్, మే 15 : మండలంలోని శెట్‌పల్లి, సుంకెట్ గ్రామాల్లో గురువారం ఇందిరమ్మ ఇండ్ల పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలను త్వరితగతిన చేపట్టాలని సూచించారు. కార్యక్రమాల్లో కార్యదర్శులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు దేవేందర్, రాజు, ఆనంద్, రాజు, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్ సందర్భంగా ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

- అధికారులకు ఎంఐఎం నాయకుల వినతి


బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతోకు వినతిపత్రం సమర్పిస్తున్న నాయకులు

శక్కర్‌నగర్, మే 15: బక్రీద్ పర్వదినం సందర్భంగా ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని కోరుతూ ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో గురువారం సబ్ కలెక్టర్ వికాస్ మహతో, పట్టణ సీఐ వెంకట నారాయణకు వినతిపత్రాలు సమర్పించారు. బక్రీద్ సందర్భంగా గోవుల తరలింపు పేరుతో కొందరు ఇబ్బందులకు గురిచేస్తున్నారని, పండుగ కోసం ఎద్దులు, గొర్రెలు, మేకలు తరలిస్తున్న వాహనాలను సైతం ఆపుతూ కొందరు చట్టాలను చేతుల్లోకి తీసుకుని ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఎంఐఎం పట్టణ అధ్యక్షుడు మీర్ ఇలియాజ్ అలీ అన్నారు. దీంతో గొడవలు జరిగే అవకాశాలుంటాయని, ముందస్తుగా అధికారులు ఈ విషయంలో తగు చర్యలు చేపట్టాలని వినతిపత్రాలు సమర్పించామని పేర్కొన్నారు. పార్టీ నాయకులు, ముస్లింలు ఉన్నారు.

### సమస్యలు పరిష్కరించాలి

ఆర్మూర్‌టౌన్, మే 15: ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ మర్కజ్ కమిటీ నూతన అధ్యక్షుడు అబ్దుల్ అజీమ్, కార్యదర్శి మున్నీ, ఉపాధ్యక్షుడు అసిఫ్, కార్యవర్గ సభ్యులు గురువారం ఎమ్మార్వో సత్యనారాయణను మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు.

### కరపత్రాల అందజేత

రెంజల్, మే 15 : మండలంలోని కందకుర్తి గ్రామ గోదావరినది ఒడ్డున నిర్మించిన శనిదేవుడి గుడి వార్షికోత్సవ కరపత్రాలను గురువారం భక్తులకు అందజేశామని సీతారామ్ త్యాగి మహరాజ్ తెలిపారు. సీతారాం ధామ్‌సంత్ ఆశ్రమంలో ఈనెల 19నుంచి 27వరకు శనిదేవుని ఆలయ వార్షికోత్సవం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

### లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

మోర్తాడ్, మే 15 : తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్‌మెంట్ నుంచి లైసెన్స్ సర్వేయర్ శిక్షణకు అర్హత కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తహసీల్దార్ కృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు మీసేవలో ఈనెల 17 వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎంపికైన అభ్యర్థులకు జిల్లా కేంద్రంలో 50 పనిదినాల్లో శిక్షణ ఇస్తారని, ఈ అవకాశాన్ని యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### 23న మారుతీ మందిర షెట్టర్ల అద్దెకు వేలం

శక్కర్‌నగర్, మే 15 : బోధన్ పట్టణంలోని మారుతీ మందిరానికి చెందిన రెండు షెట్టర్లకు అద్దెకోసం ఈనెల 23న వేలం పాట నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో రాములు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయానికి చెందిన రెండు షెట్టర్లకు గాను రెండేండ్ల కాలపరిమితికి అద్దెకు ఇవ్వడానికి బహిరంగ వేలం నిర్వహిస్తామని, ఈ అవకాశాన్ని వ్యాపారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

### జీవాల పెంపకానికి రుణాలు

మాక్లూర్, మే15 : ఎన్ఎల్ఎమ్ స్కీం ద్వారా 50 శాతం సబ్సిడీతో జీవాల పెంపకానికి రూ.కోటి వరకు రుణాన్ని అందజేస్తుందని, ఈ స్కీం ద్వారా రైతులు గొర్రెలు, మేకలు, పందుల పెంపకం, దాణా మిశ్రమం లాంటివి చేపట్టవచ్చని జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి డాక్టర్ రోహిత్‌రెడ్డి తెలిపారు. గురువారం ఆయన రైతు వేదికలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు.

### రేపు ప్రతిభా పురస్కారాల అందజేత

ముప్కాల్, మే 15 : మండల కేంద్రంలోని జీఎన్ఆర్ ఫంక్షన్ హాల్‌లో శనివారం ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు లయన్స్ క్లబ్ సభ్యులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల స్థాయిలో 2024–25 విద్యా సంవత్సరం పదో తరగతిలో 550 పైగా మార్కు లు సాధించిన విద్యార్థులకు పురస్కారాలు అందజేయనున్నట్లు తెలిపారు.

### కంపోస్ట్ షెడ్డు, నర్సరీ పరిశీలన

ఎడపల్లి, మే 15 : మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంతో పాటు నర్సరీ కంపోస్ట్ షెడ్డును పచ్చదనం స్వచ్ఛదనంలో భాగంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు ఆదేశాల మేరకు గురువారం పరిశీలించినట్లు డీపీవో శ్రీనివాస్ తెలిపారు. ఆయన వెంట ఎంపీడీవో శంకర్ నాయక్, గ్రామ కార్యదర్శి నాగరాజుగౌడ్, ఎంపీవో మన్మోహన్ శాస్త్రి, సిబ్బంది ఉన్నారు.

### విద్యార్థులకు పండ్ల పంపిణీ

శక్కర్‌నగర్, మే 15: బోధన్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (జేసీ)లో వేసవి శిక్షణకు హాజరైన విద్యార్థినీ విద్యార్థులకు గురువారం బోధన్ పట్టణ సీఐ వెంకట నారాయణ పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పట్టణ సీఐ వెంకట నారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### సామాజిక తనిఖీ వివరాలపై ప్రజావేదిక


భీమ్‌గల్‌లో ఈజీఎస్ సామాజిక తనిఖీ ప్రజావేదికలో పాల్గొన్న అధికారులు

భీమ్‌గల్, మే 15: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం 16వ విడత ఈజీఎస్ సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సాయాగౌడ్, విజిలెన్స్ అధికారి మైసల నారాయణ, అంబుడ్స్‌మెన్ శ్రీనివాసరావు, ఎంపీడీవో గంగుల సంతోష్ కుమార్, ఈజీఎస్ ఏపీవో నర్సయ్య, సామాజిక తనిఖీ స్టేట్ రిసోర్స్ పర్సన్ రమేశ్, డీఆర్పీలు, గ్రామ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.


నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

**CHANGE OF NAME**

I, Gadam Bhumaiah S/o. Gaddam Gangaram (Old name) R/o. H.No.8-6, Yergatla Vill. & Mdl, Dist. Nizamabad. Changed my name as **Gaddam Bhumanna S/o. Gaddam Gangaram (New name)**
**NTZ- 338443**

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.